# మన యుద్ధోపకరణములు

ఆత్మీయ జీవితంలో ఎదగాలని ఆశించే వారు తప్పనిసరిగా ఆకాశమండలమందున్న దురాత్మ సమూహములతో పోరాడవలసి యున్నది.ఏ ఆయుధములను చేబూని పోరాడగలం?

## 1. యేసు నామము (ఫిలిప్పీ 2:9-11)

అధికారము గల ఏకైకనామం -యేసునామం! ఈ నామం వలననే దయ్యాలు పారిపోతాయి. కుంటివాడు బాగయ్యాడు. స్వస్థతలు జరిగాయి. ఆఖరికి పరలోకం కూడా ఈ నామము వల్లనే దొరుకుతుంది,యోహాను 14:14, 16:23, హెబ్రీ 13:15, ఎఫెసీ 5:20; అపో.కా. 4:12, 3:16;

## 2. కన్నీరు (యిర్మీయా 9:1)

దేవుడు దేనిని దాటి వెళ్లినా, మన కన్నీటిని చూసి ఆయన దాటి వెళ్లడు - 1సమూ 1:10, హెబ్రీ 5:7, యోహాను 11:35, హోషే 12:4, కీర్తన 84:6, ఆది. 21:16, కీర్తన 55:8, 1సమూ 30:4

## 3. దేవుని వాక్యము (ఎఫె. 6:17)

బైబిలును చేతిలో కాదు, గుండెలో పెట్టుకోవాలి,  వాక్యము ద్వారానే ప్రభువు సైతానును జయించాడు కీర్తన 119:11, మత్తయి 4:4,7,10; దేవుని వాక్యము గొప్ప యుద్ధోపకరణము

## 4. దేవదూతలు (హెబ్రీ 1:14)

దూతలు మనకు సేవకులు. మీరెప్పుడైన దూతలను పిల్చి, పనులు అప్పగించారా? నీకు సేవ చేయడానికి 24 గంటలు వారు సిద్ధంగా ఉన్నారు 2 రాజు. 19:35, కీర్తన 34:7, 91:11,12

## 5. గొర్రెపిల్ల (యేసు) రక్తము (ప్రక. 12:11)

యేసు రక్తము, బలమైన దుర్గములను పడద్రోయగలిగినంత శక్తి కల్గియున్నది. యేసు రక్తమంటేనే పాతాళపు శక్తులన్నిటికీ హడల్ - నిర్గమ 12:22

## 6. పరిశుద్ధాత్మ శక్తి (జెకర్యా 4:7)

పరిశుద్ధాత్మ శక్తి గొప్ప యుద్ధోపకరణం. ఆ శక్తి ఎదుట ఏ శక్తి నిలువజాలదు న్యాయా. 14:6, 3:10, 6:34, 11:29, అపో.కా. 1:8, లూకా 24:49

## 7. ఉపవాసము యొక్క శక్తి (యోవే 2:12)

లోకము, శరీరము, సాతానుతో పోరాడి గెలవాలంటే ఉపవాసమే ఆయుధం 1 దిన 20:5-13